సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

చెక్కు అందజేస్తున్న కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, అక్టోబర్ 24: అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన గడీ వీధికి చెందిన అడివయ్యకు రూ. 27 వేలు, అల్లీపూర్‌కు చెందిన ప్రజ్వల్‌కు రూ. 12,500, రామ్‌నగర్‌కు చెందిన తుకారానికి రూ.48వేలు, చిన్నహైదరాబాద్‌కు చెందిన తుక్కమ్మకు రూ. 33వేలు, అనంద్‌నగర్‌కు చెందిన తేజాగౌడ్‌కు రూ. 54వేలు, బసవేశ్వర్ వీధికి చెందిన జమీల్‌కు రూ. 13,500, హమలీ కాలనీకి చెందిన వంశీకృష్ణకు రూ.33వేలు, గాంధీనగర్‌కు చెందిన అరీఫాబేగమ్‌కు రూ.33వేల విలువైన చెక్కులను అందజేశారు. నాయకులు బండిమోహన్, యాకుబ్, పద్మజ, సత్యం, గణేశ్, చంద్రయ్య, సందీప్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నీటి సరఫరాలో ఇబ్బందులుండొద్దు

మాట్లాడుతున్న అధికారులు

జహీరాబాద్, అక్టోబర్ 24: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ మంచి నీటి సహాయక సిబ్బందికి ఉంటుందని జహీరాబాద్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సాబేర్ హుస్సేన్ అన్నారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై నాలుగు రోజులుగా న్యాల్‌కల్, జహీరాబాద్ మండలాల పరిధిలోని గ్రామ మంచి నీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా న్యాల్‌కల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు శిక్షణ తరగతులకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు మహేందర్‌రెడ్డి, మహేశ్, రాజశేఖర్, ఏఈ అగ్నత్, ఎంపీవో సురేశ్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

మాట్లాడుతున్న శాస్త్రవేత్త వరప్రసాద్

జహీరాబాద్, అక్టోబర్ 24: యాజమాన్య పద్ధతులు పాటిస్తే తెల్ల కుసుమ పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని జహీరాబాద్ డీడీఎస్ -కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ అన్నారు. గురువారం జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మొగుడంపల్లి మండలంలోని గోటిగార్‌పల్లి, మొగుడంపల్లి గ్రామాల్లో రైతులకు తెల్లకుసుమ విత్తనాల ప్యాకెట్లతో పాటు వేపనూనె, లింగాకర్షక బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పంపిణీ చేసిన తెల్లకుసుమ ఐఎస్ఎఫ్-764 రకం విత్తనం 125-130 రోజుల్లోనే పంట చేతికి వస్తుందన్నారు. వర్షాధారం కింద ఎకరాకు 6-7, నీటి పారుదాల కింద 8-10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. తెల్లకుసుమలో 30.6 శాతం నూనె శాతం కలిగి ఉంటుందని తెలిపారు. చీడపురుగులను నివారించేందుకు ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగుల ఉధృతిని నివారించుకోవచ్చొన్నారు. కంది పంటలకు ఆశించే ఫ్యూజేరియం ఎండు తెగుళ్లు, స్టేరిలిటీ మొజాయిక్ వైరస్ తెగుళ్లు, మారకపచ్చల పురుగులు, శనగపచ్చ పురుగుల నివారణ చర్యలపై డీడీఎస్-కేవీకే పంట యాజమాన్యం శాస్త్రవేత్త రమేశ్ రైతులకు అవగాహన కల్పించారు.

గెలిపిస్తే విద్యా వ్యవస్థలో మార్పునకు శ్రీకారం

మాట్లాడుతున్న అభ్యర్థి నరేందర్‌రెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 24: త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుడతానని, తనకు విద్యా సంస్థలు ఉన్నందున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డిలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నవంబర్ 6లోగా అర్హులైన వారు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి అమలుకు టీఎన్జీవోలు సమ్మెకు దిగుతామని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనాలు అమలు చేసేందుకు ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 24: నారాయణఖేడ్, మనూరుతోపాటు పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవి లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. నాయకులు రవీందర్‌నాయక్, అభిషేక్ శెట్కార్, విఠల్‌రావు, సంగప్ప, మల్‌గొండ, పండరి, లక్ష్మారెడ్డి, నారాయణనాయక్, సాయిలు, విజయ్ పాల్గొన్నారు.

మాధవానంద ఆశీస్సులు

నారాయణఖేడ్ శివారులోని రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీగురు మదవానంద ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామిని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తా సమీపంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భక్త మార్కండేయ ఆలయ నిర్మాణ పనులను మాధవానంద సరస్వతి స్వామి పరిశీలించారు. నాయకులు రవీందర్‌నాయక్, నగేశ్, పార్శెట్టి సంగప్ప, అంజాగౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

సంగారెడ్డి, అక్టోబర్ 24: చాలీచాలని వేతనాలతో మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారినికి శుక్రవారం చేపట్టనున్న చలో సీడీఎంఏ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు సువర్ణ, శ్రీను, లక్ష్మణ్, యాదగిరి, నర్సింలు, రాజు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

జహీరాబాద్, అక్టోబర్ 24: జహీరాబాద్ మున్సిపల్‌లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కాంట్రాక్టు కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లో పనిచేసే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి, రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.26 వేలతోపాటు కేటగిరీల వారీగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగల వలే డీఏ అమలు చేయాలన్నారు. కార్మికులు సమస్యల సాధన కోసం శుక్రవారం చలో హైదరాబాద్‌కు కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు యశోదమ్మ, సంజీవ్, మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎర్రరాయి గనులపై అధికారుల దాడులు

జహీరాబాద్, అక్టోబర్ 24: న్యాల్‌కల్ మండలంలోని గణేశ్‌పూర్ శివారులోని ఎర్రరాయి గనులపై జిల్లా మైనింగ్, టాస్క్‌ఫోర్సు అధికారులు దాడులు చేశారు. కలెక్టర్ క్రాంతి ఆదేశాల మేరకు జిల్లా మైనింగ్ శాఖ ఏడీ రఘుబాబు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు అధికారులు అక్రమంగా తవ్వకాలు చేపడుతున్న ఎర్రరాయి గనులపై దాడులు చేశారు. అక్రమంగా రాళ్ల తవ్వకాలు చేస్తున్న రెండు యంత్రాలను స్వాధీనం చేసుకొని హద్నూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఎర్రరాయి తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో జిల్లా మైనింగ్‌శాఖ రియాల్టీ ఇన్‌స్పెక్టర్ సాయిరాం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంరావు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి

'పది'లో వంద శాతం ఫలితాలు సాధించాలి

హత్నూర, అక్టోబర్ 24: పదో తరగతిలో వందశాతం ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. గురువారం హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వార్షిక పరీక్షల్లో వందశాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

రాయికోడ్, అక్టోబర్ 24: అయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చని అదనపు కలెక్టర్ మనోజ్‌కుమార్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ సోమేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని శంశోద్దీన్‌పూర్ గ్రామ శివారులో టోపాళ రాములు, టోపాళ గోపాల్ సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ రైతులకు ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నదని, జిల్లాలో 1,200 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగవుతున్నదని తెలిపారు.

డిజిటల్ క్రాప్ సర్వే షురూ

రాయికోడ్, అక్టోబర్ 24: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమం ప్రారంభమైందని మండల వ్యవసాయ శాఖ అధికారి సారిక తెలిపారు. గురువారం స్థానికంగా మాట్లాడారు. కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు సర్వే పనులను ప్రారంభించామన్నారు. మండల పరిధిలో 40,640 ఎకరాల్లో 15,700 మంది రైతుల పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే చేయడం జరుగుతుందన్నారు. సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఏఈవోలు యాదగిరి, శివశంకర్, మల్లేశం, దీపిక, కల్పన, మమత, వరప్రతాప్ ఉన్నారు.

27న ఉమ్మడి జిల్లా ఆర్చరీ క్రీడాకారుల ఎంపిక

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 24: పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 27న కొల్లూర్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో ఆర్చరీ అండర్-14, అండర్-17 బాల బాలికల ఎంపికలు జరుగుతుందని పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి అమూల్యమ్మ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియకు హాజరయ్యే విద్యార్థులు ఒరిజినల్ బోనాఫైడ్‌తో 27న ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 97018 13552, 99088 66116 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జీపీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష

గుమ్మడిదల, అక్టోబర్ 24: మండలంలోని జీపీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీవో దయాకర్‌రావుతో పాటు పలు శాఖల అధికారులతో మాట్లాడారు. కార్యదర్శులు తాగు నీటి సరఫరాపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.

ఓపెన్ డిగ్రీ చేయండి

అందోల్, అక్టోబర్ 24: ఇంటర్ తర్వాత చదువును మధ్యలోనే ఆపేసిన విద్యార్థులకు ఓపెన్ డిగ్రీ చక్కని అవకాశమని ఓపెన్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జోగిపేట నెహ్రూ డిగ్రీ కళాశాలలో ఓపెన్‌డిగ్రీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం కోఆర్డినేటర్ పండరితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నవని, ఈ నెల 30 వరకు గడువు ఉన్నదన్నారు. అనంతరం ఓపెన్ డిగ్రీ తరగతుల గోడపత్రికను ఆవిష్కరించారు. వివరాలకు 73829 29780, 94948 75790 నంబర్లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దయానంద్, ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు.

మేడాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

గుమ్మడిదల, అక్టోబర్ 24: మండలంలోని నల్లవల్లి మేడాలమ్మ తల్లిని గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే దర్శించుకొని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

నూతనోత్సాహంతో పని చేయాలి

హరీశ్‌రావును కలిసిన గుమ్మడిదల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

గుమ్మడిదల, అక్టోబర్ 24: బీఆర్‌ఎస్‌లో నూతనోత్సాహంతో పని చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొనుల బాల్‌రెడ్డి, వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గురువారం హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కేసీఆర్ అడుగుజాడల్లోనే నడవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మంద భాస్కర్‌రెడ్డి, కొత్తపల్లి సంతోష్‌రెడ్డి, నక్క వెంకటేశ్‌గౌడ్, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, నరహరి, మహ్మద్‌ఫయాజ్, హన్మంత్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడి ఉన్నారు.

శుభకార్యానికి రావాలని ఆహ్వానం

జిన్నారం, అక్టోబర్ 24: మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును బీఆర్‌ఎస్ మండల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ జిల్లా నాయకులు కొలను బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో హరీశ్‌రావును కొడకంచి మాజీ సర్పంచ్ చెట్టి శివరాజ్ కలిసి తన కుటుంబంలో జరిగే వివాహానికి ఆహ్వానించారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి

నారాయణఖేడ్: కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 24: నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నారాయణఖేడ్, నిజాంపేట మండలాలకు చెందిన 116 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి తహసీల్దార్ భాస్కర్‌తో కలిసి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మరో 37 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తున్నదని తెలిపారు. మండలంలోని తుర్కపల్లి, హన్మంత్‌రావుపేట్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

ప్రతి గింజనూ కొంటాం

కల్హేర్, అక్టోబర్ 24: వానకాలంలో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొంటామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని కృష్ణాపూర్, రాపర్తి గ్రామాలల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివ శ్రీనివాస్, ఏపీఎం సాయిలు, ఏఈవో కృష్ణవేణి, నాయకులు దేవదాస్, వీర్‌శెట్టి, తుకారాం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట్, అక్టోబర్ 24: మండల కేంద్రమైన నిజాంపేట్, బాచెపల్లి గ్రామంలో డీసీఎంఎస్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంబించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, ఎంపీటీసీ లింగారెడ్డి తదితరులున్నారు. మండల పరిధిలోని బాచెపల్లి గ్రామానికి చెందిన అక్కంపేట లక్ష్మి, చీముల బాలమణిరెడ్డి, బాలకిషన్, రాజబోయిన వంశీకి కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు.

పోలీసులు ప్రజలకు భరోసా కల్పించాలి

క్రైమ్ రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

బొల్లారం, అక్టోబర్ 24: ప్రజలకు పోలీసు లు భరోసా కల్పించాలని ఎస్పీ చెన్నూరి రూపే శ్ అన్నారు. డీజీపీ ఆదేశాల మేరకు వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. సీఐ గంగాధర్ మొక్కను బహూకరించారు. స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్క నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా స్టేషన్ క్రైమ్ రికార్డులను పరిశీలించి, పలు నేర పరిశోధన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. రౌడీ షీటర్లపై నిఘా పెట్టి, పారిశ్రామికవాడలో నేర నిష్పత్తి తగ్గుదలకు కృషి చేయాలని, సైబర్ నేరాలను నియంత్రించాలన్నారు. రాత్రి వేళల్లో పారిశ్రామిక వాడలో పెట్రోలింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ సంజీవరావు, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ గంగాధర్, ఎస్సై రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

కంది సెంట్రల్ జైలును తనిఖీ చేస్తున్న జిల్లా జడ్జి భవానీ చంద్ర

ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం

కంది, అక్టోబర్ 24: జైలు జీవితం గడుపుతూ న్యాయ సేవలు పొందలేని ఖైదీల కోసం ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీ చంద్ర పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కందిలోని సెంట్రల్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులోని బ్యారక్ గదులు, బాత్‌రూంలు, పరిసరాలను పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి సదుపాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. ఖైదీలకు వడ్డించే భోజనం, కూరగాయలు, స్టోర్ రూం, లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించారు. సమయానికి బెయిల్స్ అందుతున్నాయా, ములాఖత్‌లు జరుగుతున్నాయా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులతో మంచి జీవితం గడపాలని, మరోసారి ఇలాంటి తప్పులు చేయకూడదని సూచించారు. మహిళా ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సదుపాయాలపై జైలు సూపరింటెండెంట్‌కు పలు సూచనలు, చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్, జైల్ సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్ రాయ్ ఉన్నారు.

రైల్వే కార్మికుల సంక్షేమమే లక్ష్యం

మాట్లాడుతున్న రైల్వే కార్మిక మజ్దూర్ సంఘం సెక్రటరీ రవీందర్

జహీరాబాద్, అక్టోబర్ 24: రైల్వే కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే కార్మిక మజ్దూర్ కార్మిక సంఘం సెక్రటరీ రవీందర్ అన్నారు. గురువారం జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి సంఘం ఎంతో కృషి చేసిందన్నారు. వారికి భద్రత, డీఏ, బోనస్ ఇప్పించిన ఘనత తమ సంఘానికే దక్కిందన్నారు. డిసెంబర్ 4, 5, 6 తేదీల్లో జరిగే కార్మిక సం ఘాల గుర్తింపు ఎన్నికల్లో కార్మిక మజ్దూర్ సంఘం తరపున పోటీచేసే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పలు కార్మిక సంఘాలకు చెందిన నేతలు, కార్మికులు మజ్దూర్ కార్మిక సంఘంలో చేరారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే కార్మిక మజ్దూర్ సంఘం కోశాధికారి నర్సింహారెడ్డి, వికారాబాద్ బ్రాంచ్ చైర్మన్ మాధవకృష్ణ, సెక్రటరీ బహదూర్, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ రమేశ్, తాండూర్ బ్రాంచ్ చైర్మన్ శ్యామ్‌చావన్ పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధులివ్వండి

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, అక్టోబర్ 24: నూతనంగా బాధ్యతలు చేపట్టిన్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని ఆర్సీపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్సీపురం డివిజన్ సమస్యలను కమిషనర్‌కు వివరించి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్, థీమ్‌పార్కు, రాయసముద్రం చెరువు సుందరీకరణ, హిందూ శ్మశానవాటిక అభివృద్ధి, సీసీ రోడ్ల ఏర్పాటును కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించి విడతల వారీగా నిధులు మంజూరు చేస్తామన్నారని తెలిపారు. అనంతరం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి డివిజన్‌లో పలు సమస్యలను వివరించి, డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం రూ.5.8కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి

బొల్లారం, అక్టోబర్ 24: ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజాబాల్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కేవీఆర్ కాలనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 11వ వార్డు బీరప్ప బస్తీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మున్సిపల్ సాధారణ నిధులు రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కమిషనర్ మంగతాయారు, కౌన్సిలర్లు బీరప్ప యాదవ్, ఏఈ కిష్టయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, స్థానికులు అరుణ్, వెంకట్ రెడ్డి, రాజు, రమేశ్, పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 24: ప్రతి ఒక్కరికీ క్యాన్సర్‌పై అవగాహన ఉండాలని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎస్ రత్నప్రసాద్ అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆదర్శ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, సామాజిక శాస్త్ర విభాగాల సహకారంతో క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ క్వెస్ట్ చైర్మన్ లాడె మల్లేశం, అధ్యక్షుడు జార్జ్ మ్యాథ్యూ కార్యదర్శి రామప్ప, జోన్ చైర్మన్ కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

యునైటెడ్ నేషన్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఎస్ఎన్ఎల్ సహకారంతో విజిలెన్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీఎస్ఎన్ఎల్ అధికారి ఫణికుమార్ హాజరై అపరిత వ్యక్తులు పంపే లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు.

రెండో రోజు కొనసాగిన నిరసన

పుల్కల్, అక్టోబర్ 24: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, దసరా, దీపావళి బోనస్ ప్రకటించాలంటూ మండల పరిధిలోని ఇటిక్యాల ఎమ్మెస్ కంపెనీ ఎదుట మహిళా కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజుకు చేరింది. హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ సమ్మెకు మద్దతు తెలిపారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యాజమాన్యం కోరిక మేరకు కార్మికులు, హెచ్ఎంఎస్, సీఐటీయూ నాయకులతో రెండు గంటల పాటు కొనసాగిన చర్చలే విఫలమయ్యాయి. బోనస్‌గా రూ.1,500 లేదా రూ.2,000 మాత్రమే చెల్లిస్తామని యాజమాన్యం తెలుపడంతో కార్మికులు ఒప్పుకోలేదు. దీంతో తమ డిమాండ్లు పరిష్కారమయ్యేవరకు నిరసన కొనసాగిస్తామని కార్మికులు తేల్చి చెప్పారు.

రేపు విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సు

సంగారెడ్డి, అక్టోబర్ 24: జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సు ఈ నెల 26న సంగారెడ్డిలోని డివిజన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ శ్రీనాథ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సును టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ రూరల్-1 చైర్‌పర్సన్ నాగేశ్వర్‌రావు ఫోరం సభ్యుల సమక్షంలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు విద్యుత్ వినియోగదారులు సకాలంలో సదస్సుకు హాజరై సమస్యలను అధికారులకు వివరించి సత్వర సాయం పొందాలన్నారు. విద్యుత్ సరఫరాలో వచ్చే అంతరాయం, విద్యుత్ హెచ్చు తగ్గు సమస్యలు, విద్యుత్ మీటరు సమస్యలు, విద్యుత్ బిల్లుల సమస్యలు, అలాగే కొత్త సర్వీసులు ఇవ్వడంలో జాప్యం, నిరాకరణ, యాజమాన్య బదిలీ, సర్వీసులో(కేటగిరీ) మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ సమస్యలు పరిష్కరించుకునేందుకు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పెండింగ్ స్కాలర్‌షిప్పులు చెల్లించాలి

జహీరాబాద్, అక్టోబర్ 24: పెండింగ్ స్కాలర్ షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, రాజులు డిమాండ్ చేశారు. గురువారం జహీరాబాద్‌లో ఏబీవీపీ అధ్వర్యంలో ప్రధాన రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడేండ్లుగా పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పవన్, తరుణ్, ప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

మిన్పూర్‌లో పోలీసులు పికెటింగ్

పుల్కల్, అక్టోబర్ 24: మండలంలోని మిన్పూర్‌లో ఈ నెల 20న ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న విషయంలో మూడు రోజులుగా గ్రామంలో పోలీస్ పికెటింగ్ కొనసాగుతున్నది. గ్రామంలో ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న గొడవలు కాస్త సద్దు మనిగినా రోజూ పది మంది పోలీసులు పహారా కాస్తున్నారని ఎస్సై పాటిల్ క్రాంతికుమార్ తెలిపారు.

ఎండుగంజాయి పట్టివేత

ఝరాసంగం, అక్టోబర్ 24: బీదర్ నుంచి ఎండు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంత్, ఎస్ఐ నరేశ్ తెలిపారు. గురువారం ఝరాసంగం పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి రెవెన్యూ అధికారులు, క్లూస్ టీంతో దత్తగిరి ఆశ్రమం ముందు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన బైక్‌ను సోదా చేయగా సీట్ కవర్‌లో 1,295 గ్రాముల ఎండు గంజాయి బయటపడింది. మండల పరిధిలోని బొప్పన్‌పల్లి గ్రామానికి చెందిన మ్యతరి అనిల్ బీదర్‌లోని ఇరానిగల్లికి చెందిన పునీత్, జాఫర్ నుంచి గంజాయి తెస్తుంటే పట్టుకున్నారు. గంజాయి విలువ రూ.32,375 వేలు ఉంటుందని తెలిపారు. నిందితుడి సెల్‌ఫోన్, మోటర్ సైకిల్‌ను స్వాదీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అక్రమ తవ్వకాల అడ్డగింత

రామచంద్రాపురం, అక్టోబర్ 24: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల శివారులో ప్రభుత్వ భూమిలో చేపడుతున్న అక్రమ తవ్వకాలను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అర్ధరాత్రి మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం రావడంతో బీడీఎల్ పోలీసుల సహకారంతో తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్ రాత్రి వెళ్లి అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకొని టిప్పర్, జేసీబీని సీజ్ చేసి బీడీఎల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : ZAHEERABAD
O.S.No. 85 OF 2016

Between:
Raipally Chandraiah ... Plaintiff
AND
Raipally Bakkappa and others ...Defendants

To,
1. Smt. Poolamma W/o Raipally Bakkappa, Aged 50 Years, Occ: Agriculture.
2. Narsimulu S/o Raipally Bakkappa, Aged 28 Years, Occ: Private Employee,
Both R/o. Buchnelly Village, Zaheerabad Mandal, Sangareddy District, T.G.

Whereas the above-named plaintiff have filed the above Suit against you for correction of Pahanis in respect of Sy.No.90/5, admeasuring Ac.4-00 gts, of Buchnelly Village, Zaheerabad mandal, Sangareddy District, T.G and Injunction.

You are hereby ordered to appear in the above-named court in person or through Advocate on 13-11-2024 at 10:30 A.M. failing which the matter will be decided on merits.

// By order of the Court //

Sd/- Sri Ashok Patil, Jagadish
Advocates
H.No.2-1-171, N.G.O's Colony
Zaheerabad, Dist: Sangareddy

Place: Zaheerabad,
Date: 25-10-2024.